మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో కట్టెల పొయ్యిపై రొట్టెలు కాలుస్తున్న మహిళ

సిలిండర్ ₹400 లే..

మహబూబ్‌నగర్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం పేదలకు సిలిండర్ అందకుండా చేసింది. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో సిలిండర్ ధర ఒకే సారి మూడింతలు పెంచింది. దీని బండబడ గ్యాస్ అంటేనే భయపడేలా చేసింది. ప్రతిసారి గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరిచింది. వంట గ్యాస్ ధరలు అమాంతంగా పెరగడంతో గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ కట్టెలపొయ్యిలు అంటుకుంటున్నాయి. ఎన్నిసార్లు విమర్శలు మొత్తుకున్నా మోదీ కనికరించలేదు. మహిళలు రోడ్డెక్కినా ఫలితం లేకుండాపోయింది. అధికారంలో వచ్చే నాటికి రూ.400 ఉన్న గ్యాస్ ఏకంగా రూ.1200 కు పెంచి ఎన్నికల ఎఫెక్ట్ పడుతుందేమోనన్న భయంతో రూ.200 తగ్గించింది. అయినా పేదలకు ఇది పెనుభారంగా మారింది.

మనస్సున్న మారాజు కేసీఆర్

మనసున్న మారాజు సీఎం కేసీఆర్ మాత్రం 15న బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ధర తగ్గించి ఇస్తామని ప్రకటించింది. పేద, మ ధ్య తరగతి మహిళలకు ఏకంగా వంట గ్యాస్‌ను కేవలం రూ.4 వందలకే అందిస్తామని హామీ ఇచ్చింది. దీంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసి నా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపైనే చర్చ నడుస్తున్నది. కేసీఆర్ ఏది చెబితే అది చేసి చూపిస్తారని గంటాపథంగా చెబుతున్నారు. గ్యాస్ ధరలు పెరగడంతో ఉమ్మడి జిల్లాలో దాదాపు 30 శాతం కుటుంబాలు మళ్లీ కట్టెల పొయ్యినే నమ్ముకున్నాయి. మధ్య తరగతి కుటుంబాలు కూడ గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవడం పట్టణ ప్రాంతా ల్లో కనిపిస్తుంది. గతంలో ఏడాదికి ఐదు నుంచి ఆరు సిలిండర్లు వాడేవాళ్లు ఇప్పుడు మూడింటికే పరిమితమయ్యారు. పేదలు ఏడాదికి నాలుగు సిలిండర్లు వాడుతుంటే ఇప్పుడు నాలుగి తగ్గించేశారు. రెండు సిలిండర్లు అయితే చాలని భావిస్తున్నారు. అంతేగాక వేలాది జర్నలిస్టు కుటుంబాలకు సైతం తక్కువ ధరకే వంట గ్యాస్ అందనున్నది. జర్నలిస్టులు కూడ ఆనందంలో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 2500 మంది జర్నలిస్టు కుటుంబాలు కూడ గ్యాస్ పెంపుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఇక రూ.4 వందలకే..

మహిళలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించడంతో మహిళల ఆనందానికి అవధు లేకుండాపోయాయి. కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ అడ్డగోలుగా గ్యాస్ ధరలను పెంచి పేద, మధ్య తరగతిపై ధరాఘాతం మోపింది. కానీ మహిళల కష్టాలను అర్థం చేసుకున్న బీఆర్ఎస్ మళ్లీ అధికారంలో వచ్చిన వెంటనే రూ.400లకే సిలిండర్ ఇస్తామని ప్రకటించింది. ఇది వెంటనే అమలులో వస్తుందని పార్టీ నాయకులు చెబుతున్నారు. కేంద్రం ఎంత పెంచినా బీఆర్ఎస్ మాత్రం కేవలం రూ. 400లకే ఇవ్వాలని నిర్ణయించడంపై సర్వత్రా చర్చ నడుస్తున్నది. ఇదే గనుక జరిగితే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు 15 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఇందులో జర్నలిస్టులను కూడ చేర్చడంతో సుమారు 2,500 మంది అక్రిడిటేషన్ ఉన్న వారికి కూడా వర్తించనున్నది.

పేదలకు వరం.. కేసీఆర్ నిర్ణయం

కేసీఆర్ పేదల పక్షపాతి అని.. వారు పడుతున్న బాధలను అర్థం చేసుకొని చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని మహిళలు అంటున్నారు. కట్టెలపొయ్యి పపోయి సిలిండర్ వచ్చిందనే సంతోష పడుతున్న సమయంలోనే కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరను పెంచుతూ ఏకంగా రూ.12 వందలు చేసింది. గతంలో నెలకు ఒక సిలిండర్, ఏడాదికి సుమారు 8 నుంచి 12 వరకు సిలిండర్లు తీసుకునేవారు.. ప్రస్తుతం వాటి సంఖ్య పూర్తిగా తగ్గిందని ఏజెన్సీ నిర్వాహకులే చెబుతున్నారు. డిమాండ్ పూర్తిగా తగ్గిపోయిందని, చాలామంది సిలిండర్లు అంటే వద్దనే పరిస్థితి నేటిది. ఒక్క రోజు సిలిండర్ రాకపోతే గగ్గోలు పడిన వినియోగదరాలు ఇప్పుడు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలంటేనే జంకుతున్నారు. మొత్తంపై సిలిండర్ ధర తగ్గించి ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీ మహిళ లకు వరంగా మారింది.

కాంగ్రెస్ నేతల్లో గుబులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కర్ణాటక ప్రాంతం సరిహద్దుగా ఉంది. ఇటీవలే కన్నడ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. కానీ అధికారం వచ్చి ఆరునెలలు కాకముందే వాటన్నింటినీ తుంగలో తొక్కింది. హామీలు నెరవేర్చలేమని చేతులెత్తేసింది. అయితే పక్క రాష్ట్రంతో మన రాష్ట్రం పరిశీలా వరకు బంధుత్వాలు ఉన్నాయి. ఆక్కడి పరిస్థితిని తెలుసుకున్న మహిళలు కాంగ్రెస్ వాగ్దానాలిచ్చి నేరవేర్చడం లేదని తెలిసి ఖంగుతింటున్నారు. అక్కడి పరిస్థితిని తెలుసుకుంటున్న కాంగ్రెస్ నేతలు ఎలా జనంలోకి వెళ్లాలని మదనపడుతున్నారు. ఇలా అయితే ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ప్రచారం చేస్తామని కొందరైతే బాహాటంగానే పెదవి విరుస్తున్నారు.

- ధర తగ్గిస్తూ మ్యానిఫెస్టోలో ప్రకటన
- గృహిణులకు బీఆర్ఎస్ అద్భుత వరం
- మళ్లీ అధికారంలోకి రాగానే అమలు
- ఒక్కోసిలిండర్‌పై రూ.600పైనే భారం
- ఎక్కడ చూసినా మ్యానిఫెస్టోపైనే చర్చ
- మళ్లీ కేసీఆర్ సర్కారే రావాలని ఆకాంక్ష
- మోదీ పెంచితే.. కేసీఆర్ తగ్గించి ఇస్తారు
- కేంద్రం బండభారంపై మహిళ ల కన్నెర్ర
- కట్టెల పొయ్యిని నమ్ముకున్న పలువురు
- కేసీఆర్ నిర్ణయంతో తీరనున్న కష్టం

సీఎం కేసీఆర్ ప్రకటన శుభపరిణామం

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిలిండర్ ధరలను పెంచుతూనే ఉన్నది.నిత్యావసరాల ధరలు కూడా ఆకాశాన్నుంటుతున్నాయి. సిలి డర్‌ను మూడింతలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపింది. ఎప్పుడు ఏ ధర ఉంటుందో తెలియక సతమతమవుతున్నాం. ఇయాల ఉన్న ధర మళ్లీ సిలిండర్ తీసుకునేటప్పుడు ఉండడం లేదు. దీంతో సిలిండర్ కొనలేక.. పొయ్యిలకు కట్టెలు దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో అర్హులకు రూ.400కే సిలిండర్ ఇవ్వనున్నట్లు ప్రకటించడంతో చాలా ఆనందగా ఉన్నది. చాలా మంది పేద కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు ఉంటుంది.

-అరుణ, తిర్మలాపూర్ గ్రామం, రాజాపూర్ మండలం

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..

ముఖ్యమంత్రి కేసీఆర్ ఇ టీవల ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పడం ఎంతో సంతోషగా ఉన్నది. బీజేపీ ప్రభుత్వం సిలిండర్ ధరలను మూడింతలు పెంచింది. కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే పరిస్థితులు వచ్చాయి. ఎన్నికల వేళ బీజేపీ నాయకులు వచ్చి ఏవో మాయమాటలు చెబుతున్నాం. వారిని ఎట్టి పరిస్థితుల్లోనే నమ్మం. సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి వస్తే రూ.400కే గ్యాస్ ఇస్తామని చెప్పారు. ఆయన మాట ఇచ్చారంటే ఎట్టి పరిస్థితుల్లోనూ మరువరు. అలాంటి వ్యక్తికి జీవితాంతం రుణపడి ఉంటాం. నిరంతరం అభివృద్ధికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే మా మద్దతు.

- విస్సావత్ దానీబాయి, సర్దోనిపల్లి తండా, నవాబ్‌పేట

పేదలకు అండగా ఉండే సర్కారు

పేద, మధ్య తరగతి వారికి అండగా ఉండేది బీఆర్ఎస్ సర్కారు. పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భర్చు భారం తగ్గించేందుకు సిలిండర్ ధర తగ్గించడం మాడింతలు పెంచిన కట్టెల పొయ్యి బాధ తప్పించుకొని గ్యాస్ సిలిండర్ పెట్టుకుంటే పెరిగిన సిలిండర్ ధర తలకు మించిన భారంగా తయారైంది. కేసీఆర్ సార్ తీసుకున్న మంచి నిర్ణయంతో ప్రతినెలా భర్చు తగ్గి పైసలు ఆదా అవుతాయి. కేసీఆర్ సర్కారుకు మహిళా లోకం రుణపడి ఉంటుంది. సాయం చేసే సర్కారు రుణం తీర్చుకుంటాం. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను చూసి ప్రతిపక్షాలకు ఏం చేయాలో పాలుపోక అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. వారిని ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు.

- శిరీష, పాల్మెపహాడ్, గోపాల్‌పేట మండలం

సీఎం కేసీఆర్ చేసేదే చెప్తారు

సీఎం కేసీఆర్ చేసేదే చెప్తారు. చెప్పింది కచ్చితంగా అమలు చేస్తారు. అర్హులైన మహిళలకు ఒక్కో సిలిండర్‌కు రూ.400కే ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. సిలిండర్ ధర ఎక్కువ ఉందని కట్టెల పొయ్యి పెట్టుకున్నా.. కేంద్రం ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు సిలిండర్ ధరలను పెంచుతూ సామాన్యులను ఇబ్బందుకుకు గురి చేస్తున్నది. కేసీఆర్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.400కే సిలిండర్ ఇస్తే మాలాంటి పేదలకు ఎంతో మేలు జరుగుతది. మీం మోదీ ప్రభుత్వం ధరలు పెంచుకుంటూ పోతే.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తున్నది.మళ్లీ తెలంగాణ ప్రభుత్వాన్నే గెలిపించుకుంటాం.సీఎం కేసీఆర్‌కు వెన్నంటే ఉంటాం. మంచి చేసే ప్రభుకానికే మా మద్దతు.

-చిట్టెమ్మ, గృహిణి, తెల్లరాళ్లపల్లి తండా

మహిళా పక్షపాతి సీఎం కేసీఆర్

వచ్చే ఎన్నికల హామీలో భాగం గా సీఎం కేసీఆర్‌సారు రూ. 400కే సిలిండర్ అందిస్తానని మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషం. ప్రస్తుతం రూ.1100 పైసలకు సిలిండర్ ఉండడంతో ఒక పూట కట్టెల పొయ్యి, ఒక పూట సిలిండర్‌పై వంటలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. కేంద్రంలో సర్కారు అన్నిరేట్లు పెంచుకుంటూ పోతుండడంతో చాలీచాలని జీవితాలు గడిపే మేము ఒకపూట తిన్నట్లు, ఒకపూట తినకట్లు గడుపుతున్నాం. కానీ సీఎం కేసీఆర్ సారు మహిళా పక్షపాతిగా ఉంటూ రూ.400కే సిలిండర్ ఇస్తానడం సంతోషంగా ఉంది. పెళ్లీడుకు వచ్చిన ప్రతి ఆడపడుచు పెండ్లికి కల్యాణలక్ష్మితో ఆదుకుంటుండు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించుకుని ఆయన రుణం తీర్చుకుంటాం.

- కావలి ఈశ్వరమ్మ, గృహిణి, బెక్కెం,చిన్నంబావి మండలం

సామాన్యులకు అందుబాటులోకి..

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్యాస్ సిలిండర్ ధర ఆకాశాన్నుంటింది. పెంచడ మే తప్పా తగ్గిందడం తెలియదు వాళ్లకు. దీంతో సామాన్యులకు వంట గ్యాస్ అందనంత ఎత్తులో ఉన్నందున కట్టెల పొయ్యి దిక్కయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ సర్కారు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అద్భుతంగా ఉన్నది. అర్హులైన మహిళలకు రూ.400కే సిలిండర్ అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉన్నది. దీంతో సామాన్యులకు సైతం సిలిండర్ అందుబాటు ధరలో దొరకనున్నది. ముఖ్య మంత్రి మాట ఇచ్చారంటే తప్పకుండా నెరవేరుస్తాడన్న నమ్మకం అందరికీ ఉన్నది. ఇదొ క్కటే కాకుండా మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు. సీఎంసీఎం కేసీఆర్‌కు మా అందదండలు ఎప్పటికీ ఉంటాయి.

-గోపవారి పుష్ప, కానాయపల్లి గ్రామం, కొత్తకోట మండలం

పేదల కష్టాలు తెలిసినోడు.. కేసీఆర్

కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వా త గ్యాస్ సిలిండర్ ధరలు పెంచింది. ప్రస్తుతం గ్యాస్ ధరలు మండిపోతున్నాయి. సామాన్య, పేద మహిళలు గ్యాస్ స్టవ్ మీద చేసే పరిస్థితి లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో సిలిండర్ ధర రూ.1,200 వసులు చేస్తున్నారు. పెద్ద కుటుంబాలకైతే నెల కూడా సిలిండర్ సరిపోదు. గతంలో సబ్సిడీ ఇచ్చేవారు. ప్రస్తుతం అది కూడా బంద్ కావడంతో గ్యాస్ కంపెనీలు చెప్పిన ధరకే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇప్పుడేమో ఇష్టారీతిలో ధరలు పెంచుతున్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల కోసం గ్యాస్‌ను రూ.400కే ఇస్తానంటున్నారు. కేసీఆర్ పేదల కష్టాలు తెలిసినోడు కాబట్టి సిలిండర్ ధర తగ్గిస్తామని చెప్పారు. ఆయన మాట ఇస్తే కచ్చితంగా చేసి తీరుతరు. పేదలు ఎప్పుడూ కేసీఆర్‌కు అండగా ఉంటారు.

-రాజేశ్వరి, గార్లపాడు గ్రామం, మల్దకల్ మండలం

కేసీఆర్ పేదప్రజలపాలిట దైవం

సీఎం కేసీఆర్ పేద ప్రజల పాలిట దైవం. అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు తగ్గినా కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వంట గ్యాస్ ధరలు పెంచుతూ పోతున్నది. ధరలు భరించలేక మాలాంటి పేదలకు కట్టెల పొయ్యే దిక్కయింది. సిలిండర్ రూ.1,200 ధర పడుతుంది. చేసిన కష్టం దానికే పోతున్నది. ఏమీ మిగలడం లేదు. నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరగడంతో ఏమీ తినలేకపోతున్నాం. ఇప్పుడు ఉన్న సిలిండర్ ధర ఇంకో నెల ఉండడం లేదు. ఎప్పుడు ఏ ధర ఉంటుందో తెలియడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం కేసీఆర్ సార్ అర్హులైన కుటుంబాలకు ఒక్కో వంటగ్యాస్ సిలిండర్ రూ.400కే ఇవ్వాలని నిర్ణయించారు. చాలామందికి ఉపయోగంగా ఉంటది.మోదీ సర్కారు తీరుతో పేద,మధ్య తరగతిపై ధరల భారం పడగా.. మనసున్న మారాజు సీఎం కేసీఆర్ నిర్ణయంతో వీరికి ఊరట కలగనున్నది.

- విజయమ్మ, చిరువ్యాపారి, పాన్‌గల్

సకల జనుల మ్యాని'ఫెస్ట్'

వంటింటి కష్టాలకు చెక్

- రూ.400లకే గ్యాస్ సిలిండర్
- మ్యానిఫెస్టోలో బీఆర్ఎస్ ప్రకటన
- సీఎం కేసీఆర్ నిర్ణయంతో సంతోషం వ్యక్తం చేస్తున్న గృహిణులు
- వనపర్తి జిల్లాలో 1.18 లక్షల కుటుంబాలకు లబ్ధి

వనపర్తి, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ) : కేవలం రూ.400లకు వంట గ్యాస్‌ను అందజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇటీవల బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో మహిళలకు ఈ శుభ వార్తను అందించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో పంటింటి కష్టాలతో పాటు.. ఆర్థికంగా గట్టెక్కినట్లేనని మహిళలు పేర్కొంటున్నారు. ఇంతకాలం ఎన్నో వ్యయప్రయాసాలు పడిన నిరుపేద కుటుంబాలకు బాసటగా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో నారీలోకం ఆనందం వ్యక్తం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వంతో సంబం ధం లేకుండా నేరుగా తక్కువ ధరకు సిలిండరను అందిస్తుండడంతో సర్వ త్రా హర్షం వ్యక్తమవుతున్నది. చాలా వరకు మహిళలకు ఊరట లభించింది. సబ్సిడీపోను మిగితా డబ్బును తెలంగాణ ప్రభుత్వం భరించనున్నది. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయంతో నిరుపేదలు, సామాన్యులకు మళ్లీ వంట గ్యాస్ అందుబాటులోకి రానున్నది.

సామాన్యుడికి గుదిబండ

గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటడంతో నిరుపేద కుటుంబాలు గ్యాస్ వంటకు దూరమవుతున్నాయి. ఒక్క సిలిండర్ ధర ఒక్కో నెల ఒక్కో తీరులా ఉంటుంది. దాదాపు రూ.1200 ధర ఉండడంతో పేద, సామాన్యుడికి గుదిబండగా మారింది. ఈ క్రమంలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నా... చాలా మంది నిరుపేదలు మళ్లీ కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీ అంతంత మాత్రంగానే ఉండటంతో సిలిండర్ ధర అమాంతం పెరిగింది. దీంతో నిరు పేదలకు మళ్లీ ఒంటింటి కష్టాలు దాపురించాయి. స్టౌ.. సిలిండర్లు ఉన్నా.. అవి నిరుపయోగంగానే మిగిలిపోతున్నాయి. తప్పని పరిస్థితుల్లో ఉన్నత వర్గాలకు చెందిన వారు మినహా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థిక భారంతో సిలిండర్‌కు దూరమవుతున్నారు.

వనపర్తి జిల్లాలో లక్షా 18 వేల కుటుంబాలకు లబ్ధి

రూ.400కే సిలిండర్‌ను అందిస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడంతో వనపర్తి జిల్లాలో లక్షా 18 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నది. వీటిలో జనరల్ కనెక్షన్లు 58 వేలు, దీపం పథకం కింద 88 వేలు, ఉజ్వల పథకంలో 17 వేలు, సీఎస్ఆర్ పథకంలో 4,200 గ్యాస్ కనెక్షన్లు ఉన్నా యి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 11 గ్యాస్ ఏజెన్సీల ఉన్నాయి.

అల్లరి బుక్కు

ALLARI

చెప్పుకోండి

1. బతుకమ్మ నైవేద్యాలను ఏమని పిలుస్తారు?
2. బతుకమ్మ ఎన్ని రోజుల పండుగ?
3. బతుకమ్మలో ప్రధానంగా వాడే తెలంగాణ రాష్ట్ర పుష్పం ఏది?

బతుకమ్మ

పూర్వకాలంలో ధర్మాంగదు అనే రాజు ఉండేవాడు. ఆయన భార్య సత్యవతి. ఈ దంపతులకు వంద మంది సంతానం. తమరాజ్యంపైకి శత్రురాజు దండెత్తి వచ్చినప్పుడు.. ధర్మాంగని వంద మంది సంతానం యుద్ధానికి వెళ్తారు. అయితే, ఆ యుద్ధంలో అందరూ మరణిస్తారు. వందమందీ ఒకేసారి చనిపోవడంతో ధర్మాంగదు – సత్యవతి తీవ్రంగా బాధపడతారు. తమ దగ్గర ఉన్న డబ్బు, నగలు, ధాన్యం.. ఇతర ఆస్తిపాస్తులన్నిటినీ నిరుపేదలకు దానం చేసేస్తారు. మోక్షం కోసం తపస్సు చేసుకోవడానికి ఇద్దరూ అడవి బాటపడతారు. నిత్యం భగవంతుణ్ని ప్రార్థిస్తూ.. సాధారణ జీవితాన్ని గడుపుకుంటారు. వీరి భక్తికి లక్ష్మీదేవి కరుణిస్తుంది. వారి ముందు ప్రత్యక్షమై.. ''మీ దగ్గర ఉన్నదంతా దానం చేసేశారు. ఏమీ ఆశించకుండా సాధారణ జీవితం గడుపుతున్నారు. ఏదైనా వరం కోరుకోండి?'' అని అడుగుతుంది. అప్పుడు ఆ దంపతులు.. ''మేము సంతానం లేకుండా ఇక్కడికి వచ్చాం. నువ్వు మా కడుపున పుడితే ధన్యులమైపోతాం!'' అంటారు. దీంతో వారి కోరిక నెరవేర్చేందుకు.. లక్ష్మీదేవి వారి కూతురుగా జన్మిస్తుంది. ఆమెను చూడటానికి ఆ అడవిలో ఉండే మునులు, సాధువులు అందరూ వస్తారు. ఆ చిన్నారిని చూసి.. 'బతుకమ్మ' అని పేరు పెడతారు. 'బతుకమ్మ'గా పెరిగి పెద్దదవుతుంది లక్ష్మీదేవి. పెళ్లీడుకు వచ్చిన లక్ష్మీదేవిని.. శ్రీ మహావిష్ణువే చిత్రాంగదుడు అనే రాజు రూపంలో వచ్చి పెళ్లి చేసుకుంటాడు. ఆమె అత్తవారింటికి వెళ్తుంటే.. తోటివాళ్లు ఎంతో దుఃఖిస్తారు. అప్పుడామె.. ''పువ్వులను పర్యతంలా పేర్చి, నన్ను తలుచుకుంటూ పూజ చేయండి. అప్పుడు మీ ఇంట సకల సౌభాగ్యాలు, సంతోషం, సిరి సంపదలు కలుగుతాయి'' అని దీవిస్తుంది.

పద్యాన్ని పట్టుకోండి

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

స – ద్దు – ల – బ – తు – క – మ్మ

ఉదాహరణ : కల

జత చేయండి

పైన ఉన్న పువ్వులను.. కింద ఉన్న వాటి పేర్లతో జత చేయండి.

జవాబులు : 1. సద్దుల, 2. తొమ్మిది, 3. తంగేడు పుష్పం

స్థూలంగా : sun flower, rose, lotus, marigold

పజిల్ ర్యాండ్

బి. ఉమారాణి
ముత్యాల

ఫూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

మంచిమాట

ప్రకృతి మనిషికి ఇచ్చిన వరం.. పువ్వులు. సృష్టిలోని కొన్నిరకాల పూలు.. మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. మరికొన్ని.. ఔషధ గుణాలతో ఆరోగ్యాన్ని పెంచుతాయి.

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com